




# మీ వ్యాపారం, మీ భవిష్యత్తు!

వలస పారిశ్రామికవేత్తల కోసం
వ్యాపారం ప్రారంభించేందుకు
ఒక ప్రాథమిక గైడ్






## కృతజ్ఞతలు

**న్యూ యార్క్ లోని వలస పారిశ్రామికవేత్తలకు స్పష్టమైన సమాచారం మరియు వనరులకు ప్రాప్యతను పెంచే ప్రయత్నంలో భాగంగా ఈ గైడ్ ను న్యూ యార్క్ ఇమ్మిగ్రేషన్ కూటమి మరియు ప్రాట్ సెంటర్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ రూపొందించింది. ఈ గైడ్ యొక్క ప్రచురణకు క్యాపిటల్ వన్, NYC డిపార్ట్ మెంట్ ఆఫ్ యూత్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్, న్యూ యార్క్ సిటీ కౌన్సిల్ నగర స్పీకర్ ఆఫీస్, న్యూ యార్క్ ఇమ్మిగ్రేషన్ కూటమి యొక్క కీ టు ది సిటీ ఇనిషియేటివ్ ద్వారా ఉదారంగా నిధులు సమకూర్చబడింది.**

ఏప్రిల్ 2019 న ప్రచురించబడింది

Sydney Céspedes, Sal Muñoz మద్దతుతో Ben Dodd వారు డిజైన్ చేసారు

June Lee ద్వారా చిత్రాలు

### న్యూ యార్క్ ఇమ్మిగ్రేషన్ కూటమి (New York Immigration Coalition)

న్యూ యార్క్ ఇమ్మిగ్రేషన్ కూటమి అనేది ఒక లాభాపేక్ష లేని సంస్థ, ఇది న్యూ యార్క్ రాష్ట్రాన్ని మరింత దృఢమైనదిగా భావిస్తుంది, ఎందుకంటే ఈ రాష్ట్రం అందరికీ స్వాగతం పలుకుతుంది, అందరితో న్యాయంగా వ్యవహరిస్తుంది మరియు వారి కలలను సాకారం చేసుకునే అవకాశం ఇస్తుంది. వలసదారులు, సభ్యులు మరియు మిత్రులను కూటమి ఏకం చేస్తుంది కాబట్టి న్యూ యార్క్ వాసులందరూ అభివృద్ధి చెందుతారు.

### ప్రాట్ సెంటర్ ఫార్ కమ్యూనిటీ డెవలప్మెంట్

తక్కువ మరియు మధ్యస్థ-ఆదాయ కమ్యూనిటీలు తమ భవిష్యత్తు ప్లాన్ చేయడానికి మరియు కలలను సాకారం చేసుకోవడానికి వారికి సాధికారత కల్పిస్తుంది మరియు న్యూ యార్క్ వాసులందరికీ స్థిరమైన నగరాన్ని అందించడానికోసం ప్రాట్ సెంటర్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ నగర ప్లానింగ్, రీసెర్చ్, పాలసీ అడ్వకేసీ మరియు చిన్న వ్యాపార సహాయాన్ని మిళితం చేస్తుంది.

# కంటెంట్ల పట్టిక


**వ్యాపారం ఆరంభిస్తున్నారా? మీరు తెలుసుకోవలసినది! ........ 6**

ఈ గైడ్ ని ఎలా ఉపయోగించాలి ........ 6

ప్రారంభించడం ........ 7

ఒక బిజినెస్ స్టక్చర్ ఎంచుకోవడానికి చిట్కాలు ........ 11

**6 బిజినెస్ స్ట్రక్చర్స్ ........ 15**

ఏకైక యాజమాన్యం ........ 16

సాధారణ భాగస్వామ్యం ........ 17

పరిమిత భాగస్వామ్యం ........ 19

పరిమిత బాధ్యత కంపెనీ (LLC) ........ 21

కార్పొరేషన్ ........ 23

వర్కర్ కోఆపరేటివ్ ........ 26

**వ్యాఖ్యలు ........ 27**

**ప్రముఖ డాక్యుమెంట్లు ........ 28**

**వనరులు ........ 29**

# న్యూ యార్క్ సిటి కౌన్సిల్ స్పీకర్ కోరే జాన్సన్ వారినుండి ఒక సందేశం

ప్రియమైన న్యూ యార్క్ వాసులు,

మనకు తెలిసిన మరియు మనం ఇష్టపడే న్యూ యార్క్ నగరానికి మన వలస పారిశ్రామికవేత్తలు చాలా ముఖ్యం. అధిక కార్మిక శక్తి మరియు వ్యాపార యాజమాన్యం గల వలసదారులు మన స్థానిక ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వాస్తవానికి, వలసదారులు న్యూ యార్క్ నగరంలోని వ్యాపారాలలో సగభాగం కలిగి ఉన్నారు మరియు 2017 లో నగరం యొక్క GDP $228 కి బిలియన్ల సహకారం అందించారు. అయితే, కాబోయే వలస వ్యాపార యజమానులకు సహాయం చేయడానికి ప్రత్యేకంగా లక్ష్యంగా పెట్టుకున్న కొన్ని వనరులు ఉన్నాయి. వలసదారుల-యాజమాన్య వ్యాపారం యొక్క అభివృద్ధి చెందుతున్న రంగానికి మద్దతు ఇవ్వడానికి సిటీ ప్రయత్నాల టూల్ బాక్స్ కు ఈ వనరును జోడించడానికి నేను సంతోషిస్తున్నాను. న్యూ యార్క్ వాసులందరికీ విజయానికి గల అడ్డంకులను తొలగిస్తూనే ఉన్నామని భరోసా ఇవ్వడంలో ఇది ఒక ముఖ్యమైన దశ.

కష్టపడి పనిచేసే వలస న్యూ యార్క్ వాసులు ఫెడరల్ ప్రభుత్వంచే దాడికి గురవుతున్న సమయంలో, ఈ గైడ్ ను రూపొందించడానికి సిటీ కౌన్సిల్ మద్దతు ఇచ్చినందుకు నేను గర్వపడుతున్నాను. "మీ వ్యాపారం, మీ భవిష్యత్తు " అనేది వలస, వ్యాపారం మరియు పన్ను గురించి న్యాయ నిపుణులతో పాటు వలసదారులకు సేవలందిస్తున్న సమూహాలు మరియు పారిశ్రామికవేత్తలతో విస్తృతమైన సంప్రదింపుల పరాకాష్ఠ. అనేక విధాలుగా, ఇది ఈ రకమైన మొదటిది. వ్యాపారాన్ని ప్రారంభించాలనే ఆసక్తి ఉన్న అయితే తదుపరి ఏ దశను తీసుకోవాలో లేదా ఏ రకమైన వ్యాపారాన్ని ప్రారంభిచాలో కూడా తెలియని వలస వచ్చిన న్యూ యార్క్ వాసులందరికీ స్పష్టమైన రోడ్ మ్యాప్ మరియు సహాయక సమాచారాన్ని ఈ గైడ్ అందిస్తుంది.

న్యూ యార్క్ వాసులకు ఈ గైడ్ కీలకమైన సాధనం మాత్రమే కాకుండా, వలస వచ్చిన న్యూ యార్క్ వాసులకు ఇక్కడ స్వాగతం దొరకుతుందని మరియు నగరానికి వారి సహకారాన్ని మేము విలువైనదిగా పరిగణిస్తున్నామనే కౌన్సిల్ యొక్క సందేశాన్ని ఈ సమయంలో ఈ ప్రచురణ పంపుతుంది. ఈ గైడ్ న్యూ యార్క్ వాసులందరినీ ఆ తదుపరి అడుగు వేయడానికి ప్రేరేపించాలని నా ఆశ!

మీ సేవలో,



న్యూ యార్క్ సిటీ కౌన్సిల్ స్పీకర్
కోరే జాన్సన్

# ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల నుండి ఒక సందేశం

150 సంవత్సరాలకు పైగా, న్యూ యార్క్ వలసదారులకు మంచి అవకాశాలను కల్పిస్తూనే ఉంది. మరియు బదులుగా వారు దాని ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తూనే ఉన్నారు. వలసదారులు న్యూ యార్క్ యొక్క శ్రామిక శక్తిలో నాలుగింట ఒక వంతు ఉన్నారు మరియు స్థానిక ఆదాయంలో బిలియన్ల డాలర్ల సహకారాన్ని అందిస్తున్నారు. కానీ వలసదారులు న్యూ యార్క్ యొక్క శ్రామిక శక్తిని మాత్రమే నడిపించరు, వారు దానిని చురుకుగా రూపొందిస్తారు: 83,000 కంటే ఎక్కువ న్యూ యార్క్ నగర వ్యాపార యజమానులు వలసదారులు కాబట్టి, చిన్న వ్యాపార యజమానుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది.


విజయవంతమైన వ్యాపారాన్ని ప్రారంభించి మరియు నిర్వహించడంలో వలసదారులకు సహాయం చేయడానికి అందుబాటులో ఉండే వనరుగా ఈ గైడ్ ని అందించడానికి న్యూ యార్క్ ఇమ్మిగ్రేషన్ కూటమి మరియు ప్రాట్ సెంటర్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ చాలా గర్వంగా భావిస్తోంది. కమ్యూనిటీ-ఆధారిత సమూహాలు, ఇంక్యుబేటర్ లు, చిన్న వ్యాపార సేవలు మరియు వ్యాపారవేత్తలకు కీలకమైన సేవలను అందించే చట్టపరమైన ప్రదాతల యొక్క విస్తారమైన నెట్వర్క్ ఉంది, అయితే అందుబాటులో ఉన్న మెటీరియల్ లు ప్రాప్యత చేయలేని భాషను ఉపయోగిస్తున్నట్లు చాలా మంది కనుగొన్నారు. ఇది అన్ని వ్యాపారవేత్తలకు సంబంధించిన సమస్య కానీ ముఖ్యంగా వలసదారులకు వారు ఎదుర్కొంటున్న భాష మరియు సాంస్కృతిక అడ్డంకులు.

ఈ గైడ్ బహుళ భాషలలో ప్రాప్యత పొందగల సమాచారాన్ని అందించడం ద్వారా వలసదారులు ఎదుర్కొంటున్న కొన్ని ప్రత్యేక అడ్డంకులను పరిష్కరించడానికి సహాయం చేస్తుంది. వలస వచ్చిన కమ్యూనిటీలకు క్లిష్టమైన సహాయక వ్యాపార సేవలను అందించడానికి ముఖ్యంగా పని చేస్తున్న కమ్యూనిటీ భాగస్వాములకు ఈ విద్యా వనరు సహాయం చేస్తుంది. ఇమ్మిగ్రెంట్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ కి మరియు వారు సృష్టించే ఉద్యోగాలకు మద్దతు ఇవ్వడం న్యూ యార్క్ మొత్తం ఆర్థికాభివృద్ధికి కీలకం మరియు న్యూయార్క్ వాసులందరికీ ఎక్కువ అవకాశాలకు దారి తీస్తుంది.

విధేయుడు



స్టీవ్ చోయ్
ఎగ్జిక్యూటివ్
కమ్యూనిటీ డెవలప్మెంట్ కోసం న్యూ యార్క్



ఆడమ్ ఫ్రైడ్మాన్
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
ఇమ్మిగ్రేషన్ కోయలిషన్ ప్రాట్ సెంటర్

# వ్యాపారం ప్రారంభిస్తున్నారా? మీరు తెలుసుకోవలసినది!

## ఈ గైడ్ ఎలా ఉపయోగించాలి

వలసదారుల వ్యవస్థాపకత ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. న్యూ యార్క్ రాష్ట్రంలో, వలస వచ్చిన వ్యాపార యజమానులు మొత్తం స్వయం ఉపాధి నివాసితులలో 33.8% వాటా కలిగి ఉన్నారు, వ్యాపార ఆదాయంలో $7.2 బిలియన్ల సహకారం అందిస్తున్నారు.[1] వలసదారులు వ్యాపారాన్ని ప్రారంభించడానికి యు ఎస్ లో-జన్మించిన పౌరుల కంటే రెండింతలు ఎక్కువగా ఉన్నారు. వలస వచ్చిన వ్యాపార యజమానులకు సహాయం చేయడానికి ప్రత్యేకంగా కొన్ని వనరులు ఉన్నాయి.[2]

**న్యూ యార్క్ రాష్ట్రంలో మీ స్వంత వ్యాపారాన్ని ప్రారంభించడం మరియు నిర్వహించడం కోసం మీ ఎంపికలను అర్థం చేసుకోవడంలో మీకు సహాయం చేయడానికి, వలస స్థితితో సంబంధం లేకుండా, అన్ని ఔత్సాహిక మరియు ప్రస్తుత వలస వ్యాపారవేత్తల కోసం ఈ గైడ్ అభివృద్ధి చేయబడింది.** ఈ గైడ్ స్థూలదృష్టి వలె అందించబడింది మరియు మీకు ఏ రకమైన వ్యాపార నిర్మాణం సరైనదో, మీ వ్యాపారాన్ని రూపొందించడానికి ఆవశ్యకతలు మరియు కొన్ని రుసుములు మరియు పన్నులను నిర్ణయించడంలో మీకు సహాయపడే సమాచారాన్ని కలిగి ఉంటుంది, తద్వారా మీరు వ్యాపారాన్ని కొనసాగించవచ్చు.

ఈ గైడ్ నిర్దిష్ట పరిశ్రమ లేదా వృత్తికి అవసరమైన లైసెన్స్‌లు లేదా అనుమతులు వంటి అవసరాలను కవర్ చేయదు. **చట్టపరమైన లేదా పన్నుకు సంబంధించిన సలహాను ఈ గైడ్ అందజేయదు**. వలస వచ్చిన వ్యవస్థాపకులు వారి వ్యక్తిగత ఇమ్మిగ్రేషన్, వ్యాపారం లేదా పన్ను అవసరాలు మరియు పరిమితులకు సంబంధించి చట్టపరమైన సలహాను పొందమని గట్టిగా ప్రోత్సహించబడుతుంది. మరింత సమాచారం కోసం, ఈ గైడ్ యొక్క వనరుల విభాగాన్ని చూడండి. ఈ గైడ్ లోని సమాచారం అక్టోబర్ 2018 నాటికి ప్రస్తుతము మరియు అప్డేట్ చేయబడదు

1. “న్యూ యార్క్ లోని వలసదారులు” (అక్టోబర్ 4. 2017) American Immigration Council. www.americanimmigrationcouncil.org/research/immigrants-in-new-york
2. "వలస వచ్చిన పారిశ్రామికవేత్తలను స్వాగతించడానికి ఇకానమిక్ కేస్." (సెప్టెంబర్ 8, 2015) Kauffman Foundation. www.kauffman.org/what-we-do/resources/entrepreneurship-policy-digest/the-economic-case-for-welcoming-immigrant-entrepreneurs

# ప్రారంభించడం

## స్వతంత్ర కాంట్రాక్టర్ వర్సస్ ఉద్యోగీ? (మరియు అది ఎందుకు ముఖ్యం)

చాలా మంది వలసదారులు యునైటెడ్ స్టేట్స్ లో మంచి జీతంతో కూడిన ఉపాధిని కనుక్కోవడానికి అడ్డంకులను ఎదుర్కొంటారు. వ్యాపార యాజమాన్యం వలసదారులకు ఆర్థికంగా అభివృద్ధిచెందే అవకాశాన్ని అందించవచ్చు. ప్రత్యేకంగా, మీరు అమెరికాలో ఒక ఉద్యోగిగా పని చేయడానికి అధికారం లేకుంటే, మీ స్వంత వ్యాపారాన్ని ప్రారంభించడం వలన మీరు జీవనోపాధి పొందడంలో సహాయపడవచ్చు.

అమెరికాలో పనిచేయడానికి అధికారం లేని తనకు తెలిసిన వ్యక్తిని యజమాని ఉద్యోగానికి నియమించడం చట్టవిరుద్ధం. ప్రతి యజమాని ఈ క్రింది విధంగా, ఒక ఉద్యోగికి పని చేయడానికి అధికారం ఉందని ధృవీకరించాలి:

- ఫారం I-9 పూర్తి చేయడం
- ఉద్యోగీ యొక్క గురుతు డాక్యుమెంట్లను పరీక్షించడం (సోషల్ సెక్యూరిటీ నంబర్, గ్రీన్ కార్డ్, పాస్ పోర్ట్, మొ.)

స్వంత వ్యాపారం పొందడానికి లేదా స్వయం -ఉపాధిగల పారిశ్రామిక వేత్తగా ఉండటానికి పని అధికారం లేకుండా వలస వచ్చినవారిని నిషేధించే నిర్దిష్ట ఫెడరల్ లేదా న్యూ యార్క్ స్టేట్ చట్టం లేదు. స్వయం ఉపాధి పొందిన పారిశ్రామికవేత్తడు కొన్నిసార్లు "స్వతంత్ర కాంట్రాక్టర్"గా సూచించబడతారు. స్వతంత్ర కాంట్రాక్టర్లు తమ క్లయింట్లు కొత్త ఒప్పందాన్ని ప్రారంభించినప్పుడు వారి కోసం ఫారమ్ I-9ని పూరించాల్సిన అవసరం లేదు. ఈ గైడ్ లో వివరించిన విధంగా మీరు ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థగా వ్యాపారాన్ని ఏర్పరుచుకుంటే, చట్టపరమైన సంస్థ స్వయంగా వస్తువులు మరియు సేవలను అందించడం మరియు ఒప్పందం చేసుకోవడంతో సహా వ్యాపారాన్ని నిర్వహించగలదు.

ప్రాక్టికల్ గా చెప్పాలంటే, చాలా మంది వలసదారులు వలస స్థితితో సంబంధం లేకుండా వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వారా జీవనోపాధి పొందగలుగుతారు. పారిశ్రామికవేత్తగా మీరు పన్నులు చెల్లించడంతోపాటు మీ వ్యాపార నిర్వహణకు వర్తించే చట్టాలకు కట్టుబడి ఉండటం చాలా ముఖ్యం. వ్యాపారాన్ని ప్రారంభించడం కోసం ప్రభుత్వ అధికారులుకు మరియు బ్యాంకులకు డాక్యుమెంట్లను సమర్పించడం అవసరం కానీ ఇది యు.ఎస్ నుండి బహిష్కరణను నిరోధించడం లేదు మరియు చట్టపరమైన హోదాకి దారి తీయదని మీరు అర్థం చేసుకోవాలి. అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో, వలస ప్రక్రియల్లో న్యాయమూర్తులు వ్యాపార యాజమాన్యం మరియు పన్నుల చెల్లింపుపై అనుకూలంగా ఉండవచ్చు.

## మీరు స్వతంత్ర కాంట్రాక్టర్ అని ఎలా చెప్పాలి

మీరు స్వతంత్ర కాంట్రాక్టర్ లేదా ఉద్యోగి కాదా అని నిర్ణయించడం కష్టం మరియు మీరు ఎల్లప్పుడూ మీ స్వంత నిర్దిష్ట పరిస్థితులకు సంబంధించి న్యాయ సలహా కోసం అభ్యర్థించాలి.

స్వతంత్ర కాంట్రాక్టర్లు తమ కోసం వ్యాపారంలో ఉన్నారు మరియు వారి క్లయింట్లకు వస్తువులు లేదా సేవలను అందిస్తారు. మీ క్లయింట్లు కాకుండా, మీరు వస్తువులు లేదా సేవలను అందించడాన్ని మరియు మీ వ్యాపారం యొక్క ఆర్థిక అంశాలను ఎంత ఎక్కువ నియంత్రించినట్లైతే, మీరు స్వతంత్ర కాంట్రాక్టర్ గా అంతగా పరిగణించబడతారు, మీ క్లయింట్(ల) ఉద్యోగిగా కాదు. తదుపరి పేజీలో మీరు ఉద్యోగి వర్సెస్ స్వతంత్ర కాంట్రాక్టర్ స్థితిని పోల్చిన కొన్ని ఉదాహరణ చెక్ పట్టికలను కనుగొంటారు.


మీరు మీ వ్యాపారం కోసం ప్రత్యేక చట్టపరమైన సంస్థను ఏర్పాటు సెటప్ చేస్తే, చట్టపరమైన సంస్థ క్లయింట్లకు వస్తువులు లేదా సేవలను అందించగలదు. సాధారణంగా, మీరు **మీ వ్యాపారాన్ని కలిగి ఉంటే** మరియు నియంత్రిస్తే మీరు ఉద్యోగిగా **పరిగణించబడరు**. ఈ కారణంగా, పని అధికారం లేని వ్యాపారవేత్తలకు ఈ క్రింది వాటిని సిఫార్సు చేయబడింది:

- తమ వ్యాపారంలో మొత్తం లేదా గణనీయమైన భాగాన్ని కలిగి ఉండాలి, మరియు
- తమ వ్యాపారం యొక్క కార్యాచరణను నియంత్రించాలి.

# ఉద్యోగి లేదా స్వతంత్ర కాంట్రాక్టర్?

నేను హౌస్ కీపర్ గా పని చేస్తాను మరియు వివిధ క్లయింట్లకు నా సేవలను అందిస్తాను. నేను అందించే సేవల ధరను వివరించే వెబ్ సైట్ నా వద్ద ఉంది. నా సేవలకోసం నాకు డబ్బు చెల్లించబడుతుంది, గంటల లెక్కల్లో కాదు. క్లయింట్లు ఆన్లైన్ లేదా ఫోన్ ద్వారా నా సేవల కోసం అభ్యర్థించవచ్చు. క్లయింట్లు వారి స్వంత శుభ్ర పరిచే సామాగ్రి మరియు పరికరాలను అందిస్తారు.

నేను సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు ఒక కుటుంబానికి హౌస్ కీపర్ గా పని చేస్తాను. నేను గంటకు $15 చెల్లించాలని నా తరపునుండి నేను సంధానం చేసుకున్నాను మరియు జీవన వ్యయానికి అనుగుణంగా ప్రతి సంవత్సరం పెంచాలని మాట్లాడుకున్నాను. నేను ఏ కుటంబం కోసం పని చేస్తున్నానో వారు శుభ్ర పరిచే సామాగ్రి మరియు పరికరాలన్నిటినీ అందిస్తారు. ప్రతిరోజు ఏ పని పూర్తి చేయాలో వాటి గురించిన సూచనలతో సహా నోట్ నాకు అందిస్తారు. వారాంతాల్లో నేను కొన్నిసార్లు అదనపు డబ్బు సంపాదించడానికి ఇతర కుటుంబాల కోసం పని చేస్తాను.



| | హౌస్ కీపర్ A | హౌస్ కీపర్ B |
|---|---|---|
| వ్యాపార స్థలాన్ని ఉంచండి | ☐ | ✓ |
| మీ స్వంత సౌకర్యం, సరుకులు, పరికరాలు, సరఫరాలు మరియు సాధనాల కోసం గణనీయమైన పెట్టుబడి | ☐ | ☐ |
| లాభం లేదా నష్టం కోసం ఆర్థిక నష్టాన్ని ఊహించండి | ☐ | ✓ |
| మీ స్వంత చెల్లింపు రేటును సెట్ చేయండి లేదా చర్చించండి | ✓ | ✓ |
| మీ స్వంత సహాయాన్ని తీసుకోవడాన్ని ఎంచుకోవచ్చు | ☐ | ✓ |
| పని ఆఫర్లను తిరస్కరించవచ్చు | ☐ | ✓ |
| ఇతర క్లయింట్లకు సేవలను అందించవచ్చు | ✓ | ✓ |
| పని ఎలా, ఎప్పుడు మరియు ఎక్కడ జరగాలో నియంత్రిస్తుంది | ☐ | ✓ |
| | నేను ఒక ఉద్యోగి | నేను ఒక స్వతంత్ర కాంట్రాక్టర్ |

# ఉద్యోగి లేదా స్వతంత్ర కాంట్రాక్టర్?

కంపెనీకి అవసరమైనప్పుడు నేను అకౌంటెంట్ గా నా సేవను అందిస్తాను. కంపెనీకి నా సేవలు అవసరమైనప్పుడు నేను ఏ రోజులు మరియు ఎంతకాలం పని చేయాలో వారు నిర్ణయిస్తారు. సేవ పూర్తయినప్పుడు నాకు డబ్బు చెల్లించబడుతుంది కానీ గంటల లెక్కన కూలీ కాదు. వారు నాకు చెల్లించాల్సిన అవసరం వచ్చినప్పుడు నేను కంపెనీకి ఇన్వాయిస్ పంపుతాను. నేను ఇలాంటి అకౌంటింగ్ పని చేస్తున్న అనేక ఇతర కంపెనీలకు పని చేస్తున్నాను. నేను నా హోమ్ ఆఫీస్ నుండి పని చేస్తున్నాను మరియు నా స్వంత వర్క్ కంప్యూటర్ ఉపయోగిస్తాను.

నేను ఒక కంపెనీకి అకౌంటెంట్ గా వారానికి 30 గంటలు, పార్ట్ టైమ్ పని చేస్తున్నాను మరియు నాకు వారానికి ఒక సారి జీతం దొరకుతుంది. నేను సాధారణంగా నా స్వంత కంప్యూటర్ ఉపయోగించి ఇంటి నుండి పని చేస్తాను. నేను కావాలనుకుంటే, నేను పని చేస్తున్న కంపెనీతో ఆరోగ్య ప్రయోజనాల కోసం సైన్-అప్ చేసుకోగలను. కొన్నిసార్లు నేను ఈ కంపెనీ కోసం పని చేయనప్పుడు ఇతర చిన్న కంపెనీల నుండి జాబ్ ఆఫర్లను తీసుకుంటాను.





| | అకౌంటెంట్ A | అకౌంటెంట్ B |
|---|---|---|
| వ్యాపార స్థలాన్ని ఉంచండి | ✓ | ✓ |
| మీ స్వంత సౌకర్యం, పదార్థాలు, పరికరాలు, సరఫరాలు మరియు సాధనాల్లో గణనీయమైన పెట్టుబడి | ✓ | ✓ |
| లాభం లేదా నష్టం కోసం ఆర్థిక నష్టాన్ని ఊహించండి | | ✓ |
| మీ స్వంత చెల్లింపు రేటును సెట్ చేయండి లేదా చర్చించండి | | ✓ |
| మీ స్వంత సహాయాన్ని తీసుకోవడాన్ని ఎంచుకోవచ్చు | | ✓ |
| పని ఆఫర్లను తిరస్కరించవచ్చు | | ✓ |
| ఇతర క్లయింట్లకు సేవలను అందించవచ్చు | ✓ | ✓ |
| పని ఎలా, ఎప్పుడు మరియు ఎక్కడ జరుగుతుందో నియంత్రిస్తుంది | | |
| | నేను ఒక ఉద్యోగి | నేను ఒక స్వతంత్ర కాంట్రాక్టర్ |

# వ్యాపార నిర్మాణంకోసం చిట్కాలు

ఇప్పుడు మీరు వ్యాపారాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, మీకు ఏ రకమైన వ్యాపారం సరైనదో మీరు గుర్తించాలి! ఈ విభాగం మీ వ్యాపారాన్ని రూపొందించడానికి మీకు ఉన్న విభిన్న ఎంపికలపై సమాచారాన్ని అందిస్తుంది.

కొన్ని వ్యాపార నిర్మాణాల్లో క్లిష్టమైన నియమాలు మరియు అధిక స్టార్ట్ – అప్ ఖర్చులతో పాటు ఫైలింగ్ అవసరాలు కూడా ఉంటాయి. ఇతర వ్యాపారాలు కొద్దిగా లేదా అసలు పేపర్ వర్క్ లేకుండా ఏర్పాటు చేసుకోవడం సులభం కావచ్చు, కానీ వ్యాపార యజమాని ఎక్కువ ఆర్థిక ప్రమాదం కలిగి ఉంటారు. మీ అవసరాల కోసం ఉత్తమ వ్యాపార నిర్మాణాన్ని ఎంచుకోవడానికి, న్యూ యార్క్ రాష్ట్రంలో వ్యాపార రకాల గురించి కొన్ని ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవడం ముఖ్యం.

## మీ వ్యక్తిగత ఆర్థిక రక్షణ

ఒక వ్యాపారం అనేది వ్యాపార యజమాని నుండి వేరుగా ఉండే చట్టపరమైన సంస్థ కావచ్చు. చట్టపరమైన ఒక సంస్థ ఒక వ్యక్తిలా, ఒప్పందాలు లేదా కాంట్రాక్టులను చేసుకునే చట్టపరమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, క్రెడిట్ పొందవచ్చు మరియు ఋణ బకాయిలు పొందవచ్చు, దావా వేయవచ్చు మరియు తన చర్యలకు బాధ్యత వహించవచ్చు.

మీ వ్యాపారం ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థ అయినప్పుడు, మీరు **పరిమిత వ్యక్తిగత బాధ్యత** కలిగి ఉండవచ్చు. వ్యాపార అప్పులకు మీ బాధ్యత సాధారణంగా వ్యాపారంలో మీ వ్యక్తిగత పెట్టుబడికి పరిమితం అయి ఉంటుంది. మీ వ్యాపారం ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థ అయితే మరియు దీని పై దావా వేయబడినట్లయితే, మీ ఇల్లు లేదా మీ కారు వంటి మీ వ్యక్తిగత ఆస్తులు సాధారణంగా వ్యాపారంపై క్లెయిమ్ లను కవర్ చేయకుండా సురక్షితంగా ఉంటాయి. ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థ ద్వారా వ్యాపారం నిర్వహించే మరొక ప్రయోజనం ఏమిటంటే, పని చేయడానికి యజమానికి అధికారం లేకపోయినా లేదా వ్యాపారాన్ని యు.ఎస్. వెలుపలనుండి నిర్వహించినా, ఆ సంస్థ చట్టపరంగా వ్యాపారం చేసుకోవచ్చు.

ఈ గైడ్ లో, వ్యక్తిగత బాధ్యతలను పరిమితం చేయడానికి న్యూ యార్క్ రాష్ట్రంలో నిర్వహించలగలిగే ఈ క్రింది రకం చట్టపరమైన సంస్థల ఖర్చులు మరియు ప్రయోజనాల సారాంశాన్ని అందిస్తున్నాము. పరిమిత భాగస్వామ్యం, పరిమిత బాధ్యత కంపెనీ మరియు కార్పొరేషన్.

మీ వ్యాపారం కోసం ప్రత్యేక చట్టపరమైన సంస్థ యొక్క **పరిమిత బాధ్యత** నుండి ప్రయోజనం పొందడానికి:


- మీ వ్యక్తిగత ఆస్తులను మీ వ్యాపార ఆస్తుల నుండి వేరుగా ఉంచుకోవడం నిర్ధారించుకోండి
- మీ చట్టపరమైన సంస్థ కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతాను తెరవండి
- కాంట్రాక్టులు మరియు ప్రకటనల్లో చట్టపరమైన సంస్థ పేరును ఉపయోగించండి ( మీ పేరుకి బదులుగా)
- మీ చట్టపరమైన సంస్థ కోసం ప్రత్యేక పన్ను గుర్తింపు సంఖ్య (ఇఐఎన్) ను పొందండి మరియు అవసరమున్న చోట మరియు అవసరమున్నప్పుడు ప్రత్యేక పన్ను రిటర్నులు ఫైల్ చేయండి.

## ITIN అంటే ఏమిటి?

మీరు ఆదాయం సంపాదించినప్పుడు మీరు పన్ను కట్టాలి. సామాజిక భద్రతా సంఖ్యను పొందటానికి అర్హత లేని వారు అయితే పన్నులు ఫైల్ చేయవలసిన వారికోసం ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ (IRS) ద్వారా వ్యక్తిగత గుర్తింపు సంఖ్య (ITIN) జారీ చేయబడుతుంది. మీరు సామాజిక భత్రత సంఖ్య (SSN)ను కలిగి ఉంటే, ITIN పొందడానికి మీరు అర్హులు కాదు. పని చేయడానికి మీకున్న అధికారం గడువు ముగిసినా కూడా, పన్నులు ఫైల్ చేసే ఉద్దేశం కొరకు మీ SSN ఎల్లప్పుడూ చెల్లుబాటు అవుతుంది. మీ వలస స్థితితో సంబంధం లేకుండా, మీరు క్రెడిట్ యాక్సెస్ చేయడం లేదా బ్యాంక్ ఖాతా తెరవడం వంటి అనేక ఆర్థిక సేవలను పొందటానికి కూడా మీరు ITIN ను ఉపయోగించవచ్చు. మరింత సమాచారం కోసం మీ డబ్బు, మీ భవిష్యత్తు! తనిఖీ చేయండి. వ్యక్తిగత ఆర్థిక ఎంపికలను అర్థం చేసుకోవడానికి వలసదారులకు సహాయం చేయడానికి ఎ బేసిక్ గైడ్ ఫర్ ఫైనాన్షియల్ ఎజుకేషన్ అండ్ ఎంపవర్మెంట్ ఒక వనరు.

## EIN అంటే ఏమిటి?

ఫెడరల్ మరియు న్యూ యార్క్ స్టేట్ పన్ను ఉద్దేశ్యాలకోసం ఉద్యోగులను కలిగి ఉన్న ఏ వ్యాపారం అయినా ఒక యజమాని గురుతు సంఖ్య (EIN) పొందాలి కార్పొరేషన్లు మరియు మోస్ట్ పరిమిత బాధ్యత కంపెనీలు (LLCs) తప్పనిసరిగా EIN పొందాలి. సాధారణంగా, బ్యాంక్ ఖాతా తెరవడానికి వ్యాపారం EIN కలిగి ఉండటం బ్యాంకులకు అవసరం. EIN పొందడానికి, ఫారం SS-4 ("యజమాని గుర్తింపు సంఖ్య కొరకు దరఖాస్తు ") ను ఐఆర్ ఎస్ కు బిజినెస్ సమర్పించవచ్చు లేదా ఫోన్ లేదా ఆన్లైన్ ద్వారా దరాఖాస్తు పెట్టుకోవచ్చు.




## మీ వ్యాపార పన్ను బాధ్యతలను అర్థం చేసుకోండి

వలస స్థితికి సంబంధం లేకుండా, యు.ఎస్ లో ఆదాయం సంపాదించే వారెవరైనా, ఫెడరల్, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. మీరు ఒంటరిగా లేదా వివాహం చేసుకున్న వ్యక్తిగా ఫైలింగ్ చేస్తున్నారా, మీరు సంవత్సరానికి సంపాదిస్తున్న మొత్తం, మరియు మీరు న్యూయార్క్ రాష్ట్రంలో నివసించే ప్రదేశం వంటి అనేక అంశాలపై పన్ను అవసరాలు ఆధారపడి ఉంటాయి.


సాధారణంగా, మీ వ్యాపార స్ట్రక్చర్ ఎంత సరళంగా ఉంటే మీ పన్ను అవసరాలు అంత సులభతరంగా ఉంటాయి. మీ వ్యాపారం నుండి ఆర్జించిన ఆదాయాన్ని మీ వ్యక్తిగత ఆదాయపు పన్ను రిటర్న్ లో నివేదించడానికి మిమ్మల్ని అనుమతించే కొన్ని వ్యాపార స్ట్రక్చర్లు ఉన్నాయి, ఇవి వ్యాపార యజమానులకు పన్ను తయారీని సులభతరం చేస్తుంది.

**ఈ గైడ్ పన్ను సలహాను అందించడానికి ఉద్దేశించినది కాదని దయచేసి గమనించండి. వలస వచ్చిన వ్యాపారవేత్తలు అర్హత కలిగిన పన్ను నిపుణుల నుండి పన్ను సలహాను పొందమని ప్రోత్సహించబడతారు.** మీ వ్యాపారానికి సంబంధించిన పన్ను ప్రశ్నలతో మీకు సహాయం చేయడానికి అర్హత ఉన్న సంస్థలను కూడా వనరుల విభాగం సూచిస్తుంది.

# రెండు వ్యాపారాల ఒక కథ

## పరిమిత బాధ్యత కంపెనీ*


ముగ్గురు స్నేహితులు కలిసి ఒక ల్యాండ్ స్కేపింగ్ వ్యాపారాన్ని ప్రారంభిస్తారు. వారు తమ వ్యాపారాన్ని ఒక పరిమిత బాధ్యత కంపెనీ (LLC) గా నమోదు చేస్తారు. వారి LLC ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థ.





ప్రతి సభ్యుడు ప్రారంభ ఖర్చుల కోసం $400 పెట్టుబడి పెడతారు మరియు కంపెనీ ఒక బ్యాంకు నుండి **వ్యాపార రుణం** తీసుకుంటారు.



వ్యాపారం విజయవంతం కాలేదు మరియు $8,000 అప్పుతో కొన్ని నెలల తర్వాత మూసివేయబడుతుంది.




పరిమిత బాధ్యత కంపెనీకి చెందిన ప్రతి సభ్యుడు అందించిన $400 మరియు వ్యాపారం యొక్క ఏదైనా ఇతర ఆస్తులకు నష్టం పరిమితం చేయబడింది.





బిజినెస్ యజమానులు LLC యొక్క అప్పులకు వ్యక్తిగతంగా బాధ్యత వహించరు కాబట్టి మరియు వారి వ్యక్తిగత ఆస్తులు సురక్షితంగా ఉంటాయి.



## ఏకైక యజమాని

ఒక ఏకైక యజమాని తన స్వంత ల్యాంజ్ స్కేపింగ్ బిజినెస్ ప్రారంభిస్తుంది. ఆమె మరియు ఆమె వ్యాపారం చట్టం ప్రకారం ఒక చట్టపరమైన సంస్థగా పరిగణించబడుతుంది.




ఆమె తన సేవింగ్స్ నుండి $400 పెట్టుబడి పెడ్తుంది మరియు తన కొత్త బిజినెస్ కోసం పరికరాలను కొనడానికి **వ్యక్తిగత**క్రెడిట్ కార్డ్ తీసుకుంటుంది.




వ్యాపారం విజయవంతం కాలేదు మరియు క్రెడిట్ కార్డ్ రుణంలో $8,000తో ముగుస్తుంది.




ఏకైక యజమాని తను పెట్టుబడి పెట్టిన $400 ని కోల్పోయింది మరియు ఇప్పుడు $8,000 క్రెడిట్ కార్డ్ రుణాన్ని వడ్డీతో కలిపి తిరిగి చెల్లించే బాధ్యత ఆమె పై ఉంది.




ఆమె అప్పును తిరిగి చెల్లించకపోతే, ఆమె కారు, ఇల్లు మరియు వ్యక్తిగతంగా పొదుపు చేసుకున్న డబ్బుతో సహా రుణాన్ని చెల్లించడానికి క్రెడిట్ కార్డ్ కంపెనీ ఆమె వ్యక్తిగత ఆస్తుల వెనుక పడుతుంది!



*మేము ఈ ఉదాహరణలో ఒక LLC ని సూచించినాము, అయితే ఈ గైడ్ లో తరువాత చర్చించబడిన ఇతర రకాల చట్టపరమైన అంశాలు కూడా వ్యక్తిగత బాధ్యతను పరిమితం చేస్తాయి.

# ఆరు సాధారణ బిజినెస్ స్ట్రక్చర్స్

న్యూ యార్క్ రాష్ట్రంలో వలస వ్యాపారవేత్తలకు సంబంధించిన ఆరు సాధారణ రకాల బిజినెస్ యాజమాన్య నమూనాలు ఉన్నాయి. వాటిలో ఈ క్రిందివి ఉన్నాయి:

- **ఏకైక యాజమాన్యం**
- **సాధారణ భాగస్వామ్యం**
- **పరిమిత భాగస్వామ్యం**
- **పరిమిత బాధ్యత కంపెనీ (LLC)**
- **కార్పొరేషన్**
- **వర్కర్ కోఆపరేటివ్**

ఈ గైడ్ మొదటి ఐదు స్ట్రక్చర్ల యొక్క అవలోకనాన్ని అందిస్తుంది. భాగస్వామ్యాలు, ఎల్ ఎల్ సి లు లేదా కార్పొరేషన్ల ద్వారా ఒక కోఆపరేటివ్ ని స్థాపించవచ్చు. దాని యొక్క ప్రత్యేక స్ట్రక్చర్ కారణంగా, ఈ గైడ్ బిజినెస్ అవసరాలు మరియు కో ఆపరేటివ్ కి సంబంధించిన బాధ్యతల గురించి వివరంగా చెప్పదు. సహకార సంస్థల గురించి మరింత సమాచారం కోసం, వనరుల విభాగాన్ని చూడండి.

# ఏకైక యాజమాన్యం

ఒక ఏకైక యాజమాన్యం అనేది వ్యాపారాన్ని నిర్వహించడానికి మీరు ఉపయోగించగల సరళమైన మరియు రూపొందించడానికి సులభమైన బిజినెస్ స్ట్రక్చర్. మీరు ప్రభుత్వంతో ఎటువంటి పత్రాలను దాఖలు చేయకుండానే సేవలను అందించినట్లయితే లేదా వస్తువులను విక్రయించినట్లయితే మీరు ఇప్పటికే ఏకైక యజమాని అయి ఉండవచ్చు. ప్రారంభ ఖర్చులు తక్కువగా ఉంటాయి ఎందుకంటే, ఇతర వ్యాపార నిర్మాణాలకు అవసరమైన విధంగా మీరు రుసుము చెల్లించాల్సిన లేదా ఫారంలను సమర్పించాల్సిన అవసరం లేదు. మీరు మీ వ్యక్తిగత పన్ను రాబడిపై వ్యాపార ఆదాయాన్ని నివేదిస్తారు, కాబట్టి పన్ను తయారీ చాలా సులభం.

## ఏకైక యాజమాన్యం సారాంశం

| | | |
|---|---|---|
| యజమానుల # | **1 యజమాని** | ఏకైక వ్యాపార యజమాని ఒక వ్యక్తి అయి ఉంటారు. |
| స్టార్ట్ – అప్ | **ప్రారంభించడానికి అత్యంత సులభం** | మీరు వ్యాపార కార్యకలాపాలను నిర్వహించడం ప్రారంభించిన వెంటనే రూపొందించబడ్తుంది. |
| ఫీజులు/ఫారంలు | **ఏదీ లేదు లేదా కనిష్టమైనది** | ( ఐచ్ఛికం ) ఒకవేళ బిజినెస్ పేరు యజమాని పేరుకి భిన్నంగా ఉన్నట్లయితే, ఊహించిన పేరు సర్టిఫికేట్ కోసం సాధారణ ఫైలింగ్ రుసుము కౌంటీని బట్టి మారుతుంది. |
| పన్ను తయారీ | **సరళమైనది** | మీరు మీ వ్యక్తిగత ఆదాయపు పన్ను రిటర్న్‌పై వ్యాపార ఆదాయాన్ని నివేదిస్తారు. |
| బాధ్యత | **అధికంగా వ్యక్తిగతం ఆర్థిక ప్రమాదం** | వ్యాపారం యొక్క అన్ని అప్పులు మరియు బాధ్యతలకు బిజినెస్ యజమాని బాధ్యత వహిస్తారు మరియు వ్యక్తిగత ఆస్తులు ప్రమాదంలో ఉంటాయి. |
| ప్రసక్త అవసరాలు | **కొనసాగడం లేదు పునరుద్ధరణలు/ఫైలింగ్‌లు** | ఏకైక యాజమాన్యాన్ని నిర్వహించడానికి మీరు ఏదైనా ప్రభుత్వ ఏజెన్సీలకు అదనపు ఫైలింగ్లను సమర్పించాల్సిన అవసరం లేదు. |
| మంచిది దీనికి | ఎలక్ట్రానిక్ మరమ్మతు సేవలు, ల్యాండ్ స్కేపర్లు, హౌస్ కీపర్లు, ట్యూటర్లు, రచయితలు మరియు కళాకారులు | |

# సాధారణ భాగస్వామ్యం

ఆర్థిక బాధ్యత లేదా నష్టాన్ని పంచుకోవాలని మరియు కలిసి వ్యాపార నిర్ణయాలు తీసుకోవాలని చూస్తున్న ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యాపార యజమానులకు సాధారణ భాగస్వామ్యం మంచిగా ఉంటుంది.  ఒకరినొకరు విశ్వసించే వ్యాపార యజమానుల కోసం ఇది పని చేస్తుంది, ఎందుకంటే ప్రతి భాగస్వామి ఇతర భాగస్వాములు తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహిస్తారు.

ఒక ఏకైక యాజమాన్యం వలె, సాధారణ భాగస్వామ్యాన్ని ఏర్పరచడానికి పేపర్ వర్క్ చాలా తక్కువగా ఉంటుంది. మీరు మరొక వ్యక్తితో వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటే మరియు వ్యాపారంలో మిమ్మల్ని భాగస్వాములుగా ఉంచుకున్నట్లయితే మీరు ఇప్పటికే సాధారణ భాగస్వామ్యంలో ఉండవచ్చు. భాగస్వాములు ఒక భాగస్వామ్య ఒప్పందాన్ని అభివృద్ధి చేయాలని చాలా సిఫార్సు చేయబడింది, ఇది ప్రతి భాగస్వామి యొక్క హక్కులు మరియు బాధ్యతలు ఏమిటో, ప్రతి భాగస్వామి ఎంత పెట్టుబడి పెడతారు మరియు భాగస్వాములు సమస్యలను ఎలా పరిష్కరిస్తారు అని వివరించే ముఖ్యమైన పత్రం. వీటిని వివరించే భాగస్వామ్య ఒప్పందం లేకపోతే, అన్ని లాభాలు మరియు నష్టాలు భాగస్వాముల మధ్య సమానంగా విభజించబడతుంది. **భాగస్వామ్య ఒప్పందాన్ని అభివృద్ధి చేయడంలో మీరు చట్టపరమైన సహాయం తీసుకోవాలి**.

ఒక ఏకైక యాజమాన్యం విషయంలో వలె, వ్యక్తిగత ఆస్తులు సాధారణ భాగస్వామ్యంలో రక్షించబడవు మరియు ఒక భాగస్వామి యొక్క వ్యక్తిగత ఆస్తులు ఇతర భాగస్వామి యొక్క చెడు నిర్ణయం కారణంగా ప్రమాదంలో పడవచ్చు.



### భాగస్వామ్య ఒప్పందాలు

భాగస్వామ్య ఒప్పందం అనేది వ్యాపారానికి సంబంధించి ప్రతి భాగస్వామి హక్కులు మరియు బాధ్యతలు ఏమిటో తెలిపే ముఖ్యమైన పత్రం. భాగస్వామ్య ఒప్పందాలు సాధారణ భాగస్వామ్యాలకు గట్టిగా సూచించబడ్డాయి మరియు పరిమిత భాగస్వామ్యాలకు అవసరం ఉంటుంది. భాగస్వామ్య ఒప్పందం క్రింది ప్రశ్నలకు సమాధానమిస్తుంది:

- ప్రతి భాగస్వామి ఎంత పెట్టుబడి పెడుతున్నారు?
- ప్రతి భాగస్వామి యొక్క బాధ్యతలు ఏమిటి?
- భాగస్వాములు ఎలా నిర్ణయాలు తీసుకుంటారు?
- భాగస్వాములు లాభాలు మరియు నష్టాలను ఎలా పంచుకుంటారు?
- భాగస్వాములు విభేదాలను ఎలా పరిష్కరిస్తారు?
- భాగస్వామి వ్యాపారాన్ని విడిచిపెట్టాలని నిర్ణయించుకున్నప్పుడు లేదా వ్యాపారంలో ఆమె/అతని వాటాని విక్రయించినప్పుడు ఏమి జరుగుతుంది?

## సాధారణ భాగస్వామ్య సారాంశం

| | | |
|---|---|---|
| యజమానుల # | **2+ యజమానులు** | భాగస్వాములు వ్యాపారానికి యాజమాన్యం కలిగి ఉంటారు. |
| స్టార్ట్ -అప్ | **ప్రారంభించడానికి చాలా సులభమైనది** | మీరు వ్యాపార కార్యకలాపాలను నిర్వహించిన తర్వాత ఏర్పడింది. |
| ఫీజులు/ఫారంలు | **ఏదీ లేదు లేదా కనిష్టమైనది** | (ఐచ్ఛికం) ఒకవేళ బిజినెస్ పేరు యజమాని పేరుకి భిన్నంగా ఉన్నట్లయితే, ఊహించిన పేరు సర్టిఫికేట్ కోసం సాధారణ ఫైలింగ్ రుసుము కౌంటీని బట్టి మారుతుంది. భాగస్వామ్య ఒప్పందం గట్టిగా సిఫార్సు చేయబడింది. |
| పన్ను తయారీ | **సరళమైనది** | భాగస్వాములు తమ వ్యక్తిగత ఆదాయపు పన్ను రిటర్న్ పై వ్యాపార ఆదాయాన్ని నివేదిస్తారు. భాగస్వామ్యానికి సంబంధించిన సమాచార రిటర్న్ కూడా దాఖలు చేయాలి. |
| బాధ్యత | **అత్యంత వ్యక్తిగత ఆర్థిక ప్రమాదం** | ప్రతి భాగస్వామి ఇతర భాగస్వాముల చర్యలకు వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. వ్యక్తిగత ఆస్తులు ప్రమాదంలో ఉన్నాయి. |
| ప్రసక్త అవసరాలు | **కొనసాగడం లేదు పునరుద్ధరణలు/ఫైలింగ్లు** | మీ వ్యాపారం యొక్క చట్టపరమైన స్థితిని నిర్వహించడానికి మీరు ప్రభుత్వానికి దేన్ని కూడా సమర్పించాల్సిన అవసరం లేదు. |
| దీనికి మంచిది | కుటుంబ వ్యాపారాలు • దీర్ఘకాల సంబంధాలు కలిగిన వారు మరియు ఒకరినొకరు విశ్వసించే భాగస్వాములు. | |

# పరిమిత భాగస్వామ్యం

పరిమిత భాగస్వామ్యంలో, సాధారణ భాగస్వామి మరియు పరిమిత భాగస్వామి అనే రెండు రకాల యజమానులు ఉంటారు. ఒక **సాధారణ భాగస్వామి** భాగస్వామ్యం తరఫున పరిమిత భాగస్వామ్య వ్యాపారాన్ని నిర్వహించడం, ఒప్పందాలు చేయడం, నిర్ణయాలు తీసుకోవడం మరియు వ్యవహరించడం వంటి ఏకైక యజమాని లేదా సాధారణ భాగస్వామ్యాన్ని కలిగి ఉన్న యజమాని వలె అదే విధంగా నిర్వహిస్తారు.

ఒక **పరిమిత భాగస్వామి** ఒక ప్యాసివ్ పెట్టుబడిదారు. వారు డబ్బు పెట్టుబడి పెడ్తారు, లాభాల్లో తమ భాగాన్ని స్వీకరిస్తారు కానీ వారు వ్యాపారం యొక్క రోజువారీ కార్యకలాపాలను నిర్వహించలేరు లేదా భాగస్వామ్యం తరఫున వ్యవహరించలేరు. సాధారణ భాగస్వాముల వలె కాకుండా, పరిమిత భాగస్వామి యొక్క వ్యక్తిగత ఆస్తులు రక్షించబడతాయి. పరిమిత భాగస్వాముల బాధ్యత వ్యాపారంలో పెట్టుబడి పెట్టిన డబ్బుకు పరిమితం చేయబడింది.

పరిమిత భాగస్వామ్యానికి ఏకైక యాజమాన్యం లేదా సాధారణ భాగస్వామ్యం కంటే ఎక్కువ పని అవసరం ఎందుకంటే మీరు న్యూ యార్క్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ (DOS)కి పేపర్ వర్క్ ని ఫైల్ చేయాలి మరియు దానికి సంబంధించిన రుసుములను చెల్లించాలి. వ్యాపారాన్ని నడపడానికి ఇష్టపడని లేదా సాధారణ భాగస్వామి యొక్క వ్యాపార నిర్ణయాలకు బాధ్యత వహించే పెట్టుబడిదారులను కలిగి ఉన్న యజమానులకు ఈ బిజినెస్ స్ట్రక్చర్ మంచిది. పరిమిత భాగస్వామ్యం యొక్క నిబంధనలు తప్పనిసరిగా భాగస్వామ్య ఒప్పందంలో నమోదు చేయబడాలి (పేజీ 17 చూడండి).

### వార్తాపత్రిక ప్రకటన

పరిమిత భాగస్వామ్యాలు మరియు పరిమిత బాధ్యత కంపెనీలు తమ బిజినెస్ యొక్క స్థాపనను వరుసగా ఆరు వారాల పాటు రెండు వేర్వేరు వార్తాపత్రికలలో ప్రచురించాలి. కౌంటీని బట్టి, వార్తాపత్రిక ప్రచురణ ఖర్చులు ఖరీదైనవి కావచ్చు.

### **జనరల్** భాగస్వామి

- డబ్బు పెట్టుబడి పెడ్తారు మరియు లాభాలలో వారి భాగాన్ని అందుకుంటారు
- బిజినెస్ నిర్వహిస్తారు మరియు నిర్ణయాలు తీసుకుంటారు
- భాగస్వామ్యం తరఫున పనిచేస్తారు
- వ్యాపారం యొక్క అప్పులకు వ్యక్తిగతంగా బాధ్యులు. (ఒక వ్యాపార యజమాని పరిమిత బాధ్యతను అందించడానికి సాధారణ భాగస్వామిగా పనిచేయడానికి ప్రత్యేక చట్టపరమైన సంస్థను ఏర్పాటు చేయవచ్చు, కానీ ఇది సంక్లిష్టతను జోడిస్తుంది.)

### **పరిమిత** భాగస్వామి

- డబ్బు పెట్టుబడి పెడ్తారు మరియు లాభాలలో వారి భాగాన్ని అందుకుంటారు
- వ్యాపారాన్ని నిర్వహించరు
- భాగస్వామ్యం తరఫున పని చేయలేరు
- వ్యక్తిగత ఆస్తులు రక్షించబడతాయి. ఆర్థిక రిస్క్ ప్రారంభ పెట్టుబడికి పరిమితం.

## పరిమిత భాగస్వామ్య సారాంశం

| | | |
|---|---|---|
| యజమానుల # | **2+ యజమానులు** | రెండు రకాల యజమానులు ఉన్నారు మరియు ప్రతి ఒక్కరిలో కనీసం ఒకరు అవసరం: సాధారణ భాగస్వామి మరియు పరిమిత భాగస్వామి. |
| స్టార్ట్-అప్ | **ప్రారంభించడానికి మరింత కృషి అవసరం** | ఫార్మేషన్ కోసం అవసరమైన డాక్యుమెంట్లు :<br>▶ పరిమిత భాగస్వామ్యం యొక్క ధృవీకరణపత్రం<br>▶ పబ్లికేషన్ ధృవీకరణ పత్రం మరియు ప్రచురణ యొక్క ప్రమాణపత్రాలు (వార్తాపత్రిక ప్రచురణ తర్వాత) |
| ఫీజులు/ఫారంలు | **మధ్యస్తంగా ఖరీదైనది** | $200 ఫైలింగ్ రుసుము, $50 ప్రచురణ ఫైలింగ్ రుసుము యొక్క ధృవీకరణ పత్రం మరియు వార్తాపత్రిక ప్రచురణ యొక్క సాధారణ ధర $600-$1,200. భాగస్వామ్య ఒప్పందం అవసరం. |
| పన్ను తయారీ | **సరళమైనది** | మీరు మీ వ్యక్తిగత ఆదాయపు పన్ను రిటర్న్‌పై వ్యాపార ఆదాయాన్ని నివేదిస్తారు. భాగస్వామ్యానికి సంబంధించిన సమాచార రిటర్న్ కూడా ఫైల్ చేయాలి. |
| బాధ్యత | **సాధారణ భాగస్వాములకు అధిక వ్యక్తిగత ప్రమాదం** | ప్రతి సాధారణ భాగస్వామి వ్యాపార రుణాలకు వ్యక్తిగతంగా బాధ్యత వహిస్తారు. పరిమిత భాగస్వామి యొక్క బాధ్యత వారు వ్యాపారంలో పెట్టుబడి పెట్టే దానికే పరిమితం చేయబడింది. |
| ప్రసక్త అవసరాలు | **అవును** | వ్రాతపూర్వక భాగస్వామ్య ఒప్పందం అవసరం మరియు సాధారణ భాగస్వాములచే సంతకం చేయబడాలి. |
| దీనికి మంచిది | పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు కానీ నిర్ణయాలు తీసుకోవడంలో పాల్గొనడానికి ఇష్టంలేని లా వ్యక్తిగత బాధ్యతలు తీసుకోవడానికి ఇష్టపడని భాగస్వాములను కలిగి ఉన్న పారిశ్రామికవేత్తలు. | |

# పరిమిత బాధ్యత కంపెనీ

పరిమిత బాధ్యత కంపెనీ (LLC) పరిమిత బాధ్యత లేదా తక్కువ వ్యక్తిగత ఆర్థిక నష్టాన్ని అందిస్తుంది, ఇది ఏకైక యాజమాన్యం మరియు భాగస్వామ్య స్ట్రక్చర్లకు ప్రయోజనం. చట్టం ప్రకారం, వ్యాపారం అనేది వ్యాపార యజమాని(ల) నుండి ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థ మరియు యజమాని(ల) అందరూ వారి వ్యక్తిగత ఆస్తులకు రక్షణను పొందుతారు. పరిమిత బాధ్యతను కొనసాగించడానికి, యజమానులు LLC కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతాను తెరవాలి, దాని స్వంత ఖర్చులను చెల్లించడానికి LLC లో తగినంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలి, వ్యాపార ఆస్తులతో వారి వ్యక్తిగత ఆస్తులను కలపకూడదు మరియు వ్యక్తిగత కోసం LLC నిధులను ఉపయోగించకూడదు. ఖర్చులు.

LLCలో సభ్యులుగా పిలవబడే ఓనర్‌లు, వ్యాపారాన్ని తామే నిర్వహించుకోవడాన్ని ఎంచుకోవచ్చు లేదా వ్యాపారాన్ని నిర్వహించడానికి నిర్వాహకులను నియమించవచ్చు. నిర్వాహకులను ఉద్యోగులుగా పరిగణించవచ్చు మరియు ఫలితంగా పని చేయడానికి అధికారం కలిగి ఉండాలి. **ఈ ప్రాంతంలోని చట్టం అనిశ్చితంగా ఉంది, కాబట్టి పని చేయడానికి అధికారం లేని వ్యక్తులు LLCకి యజమానులుగా ఉన్నప్పటికీ, LLCకి మేనేజర్‌గా నియమించబడటానికి ముందు న్యాయ సలహా తీసుకోవాలి.**

LLC సభ్యులు LLC ఏర్పడినప్పుడు దానిపై ఎలా పన్ను విధించబడుతుందో ఎంచుకోవచ్చు. కార్పొరేషన్ లాగా LLCకి పన్ను విధించాలని IRS ఎన్నుకోవడంతో దాఖలు చేయకపోతే, యజమానులు వారి వ్యక్తిగత పన్ను రిటర్న్‌లపై వ్యాపార ఆదాయాన్ని నివేదిస్తారు. **LLC సభ్యులు వారి ఎంపికలకు సంబంధించి పన్ను నిపుణుల నుండి సలహా తీసుకోవాలి.**

## ఆపరేటింగ్ ఒప్పందం

ఆపరేటింగ్ ఒప్పందం అనేది LLCలు ఉపయోగించే ముఖ్యమైన పత్రం, దాని సభ్యులు, నిర్వాహకులు, ఉద్యోగులు లేదా ఏజెంట్ల హక్కులు, అధికారాలు మరియు బాధ్యతలను నిర్ణయిస్తుంది. ఆర్టికల్స్ ఆఫ్ ఆర్గనైజేషన్‌ను దాఖలు చేసిన తర్వాత, ఆపరేటింగ్ అగ్రిమెంట్ ముందు, సమయంలో లేదా 90 రోజులలోపు నమోదు చేయబడవచ్చు.

## పరిమిత బాధ్యత కంపెనీ సారాంశం

| | | |
|---|---|---|
| # యజమానుల | **1 + యజమానులు** | LLCలు ఒక సభ్యుడు-యజమాని లేదా LLCని కలిగి ఉన్న అనేక మంది సభ్యులను కలిగి ఉండవచ్చు. |
| స్టార్ట్ -అప్ | **మరింత అవసరం ప్రారంభించడానికి ప్రయత్నం** | నిర్మాణం కోసం అవసరమైన పత్రాలు:<br>▶ ది ఆర్టికల్స్ ఆఫ్ ఆర్గనైజేషన్<br>▶ పబ్లికేషన్ సర్టిఫికేట్ & పబ్లికేషన్ అఫిడవిట్‌లు (అవసరమైన వార్తాపత్రిక ప్రచురణ తర్వాత) |
| ఫీజులు/ఫారంలు | **ఖరీదైనది** | ఆర్టికల్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ కోసం $200 ఫైలింగ్ ఫీజు, పబ్లికేషన్ సర్టిఫికేట్ కోసం $50 ఫైలింగ్ ఫీజు మరియు వార్తాపత్రిక ప్రచురణకు $600- $1,200 సాధారణ ఖర్చు. ఆపరేటింగ్ ఒప్పందం అవసరం. |
| పన్ను తయారీ | **మధ్యస్తంగా సంక్లిష్టమైనది** | వ్యాపార నిర్మాణం మరియు సభ్యుల సంఖ్య ఆధారంగా LLC అనేక విభిన్న ఎంపికలను కలిగి ఉంది. |
| బాధ్యత | **తక్కువ బాధ్యత / ఆర్థిక ప్రమాదం** | వ్యాపారం అనేది వ్యాపార యజమాని(ల) నుండి ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థ యజమానులు పరిమిత బాధ్యత కలిగి ఉంటారు మరియు వ్యాపారంలో పెట్టుబడి పెట్టిన మొత్తం వరకు మాత్రమే ఆర్థికంగా బాధ్యత వహిస్తారు. |
| ప్రసక్త అవసరాలు | **అవును - కొనసాగుతున్న రికార్డ్ కీపింగ్ అవసరాలు** | ▶ సంస్థ యొక్క ప్రమాణపత్రం నింపిన 90 రోజులలోపు నిర్వహణ ఒప్పందాన్నిస్వీకరించండి.<br>▶ (ఐచ్ఛికం) దాని సభ్యులు/నిర్వాహకుల సమావేశాలను నిర్వహిస్తుంది<br>▶ నిర్దిష్ట LLC మరియు పన్ను పత్రాల రికార్డులను ఉంచండి<br>▶ ప్రతి 2 సంవత్సరాలకు చిరునామాను నిర్ధారించడానికి/నవీకరించడానికి ద్వైవార్షిక ప్రకటనను ఫైల్ చేయండి |
| దీనికి మంచిది | తమ వ్యక్తిగత పొదుపులు మరియు ఫైనాన్స్ లను వారి వ్యాపారం నుండి వేరుగా ఉంచాలనుకునే మరియు ప్రసక్త అవసరాలను నిర్వహించగలిగే యజమానులు. | |


# కార్పొరేషన్

ఒక కార్పొరేషన్ సాధారణంగా చాలా మంది యజమానులతో పెద్ద వ్యాపారాల కోసం ఉపయోగించబడుతుంది ఎందుకంటే ఇది షేర్లను జారీ చేసే సామర్థ్యాన్ని అందిస్తుంది. కార్పొరేషన్ లో యాజమాన్య ఆసక్తిని ఒక షేర్ సూచిస్తుంది. కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడానికి ఎక్కువ పేపర్ వర్క్ అవసరం మరియు ఇందులో ఎక్కువ ఖర్చులు ఉండనే ఉంటాయి మరియు చట్టపరమైన అవసరాలు ఉన్నాయి.

ప్రతి కార్పొరేషన్ కు ఉప-చట్టాలు, డైరెక్టర్ల బోర్డు మరియు అధికారులు తప్పనిసరిగా ఉండాలి. కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత, వాటాదారులు ఉప-చట్టాలను స్వీకరించడానికి మరియు డైరెక్టర్లను ఎన్నుకోవడానికి సంస్థాగత సమావేశాన్ని నిర్వహించాలి. చిన్న వ్యాపారాన్ని ప్రారంభించే వ్యాపారవేత్తకు కార్పొరేషన్ అనువైన బిజినెస్ స్ట్రక్చర్ కాదు. తక్కువ సంక్లిష్టత, మరింత సౌలభ్యం మరియు సులభమైన నిర్వహణతో ఒక చిన్న వ్యాపార యజమాని కోసం కార్పొరేషన్ యొక్క అన్ని ప్రయోజనాలను ఎల్ ఎల్ సి అందిస్తుంది.

అంతేకాకుండా, పని చేయడానికి అధికారం లేని వలస వ్యాపారవేత్తకు కార్పొరేట్ నిర్మాణం సాధారణంగా ప్రమాదకరం. ఒకవేళ ఆ పారిశ్రామికవేత్త సంస్థకు ఒక అధికారిగా వ్యాపారం చేస్తుంటే, లేదా కార్పొరేషన్ ద్వారా వారికి జీతం చెల్లించబడుతుంటే, వారు ఉద్యోగిగా పరిగణించబడతారు మీ బిజినెస్ ఏర్పాటు చేయబడిందని, రాష్ట్ర మరియు ఫెడరల్ పన్ను చట్టాలతో సహా అన్ని వర్తించే చట్టాల ప్రకారం నడుస్తుందని నిర్ధారించడానికి, మీ వ్యాపార ప్రణాళికలను రూపొందిస్తున్నప్పుడు చట్టపరమైన సలహా మరియు సలహాలను పొందాలి. కార్పొరేషన్ల పన్ను విధానం క్లిష్టంగా ఉంది మరియు ఈ గైడ్ పరిధిని మించి ఉంది.

## కార్పొరేట్ స్ట్రక్చర్




ఎవరైనా కంపెనీలో వాటాలను కొనుగోలు చేసినట్లైతే, వారు ఎన్ని షేర్లను కలిగి ఉన్నారు అనే దాని ఆధారంగా కంపెనీలో కొంత శాతాన్ని కలిగి ఉంటారు. కార్పొరేషన్ ఏర్పడినప్పుడు, సాధారణంగా దాని యజమానులే మొదటి వాటాదారులుగా పరిగణించబడతారు.

వాటాదారుల ప్రయోజనాలకు ప్రానినిధ్యం వహించడాని కోసం ఎన్నుకోబడిన వ్యక్తుల సమూహం. డైరెక్టర్లు కూడా వాటాదారులు కావచ్చు, కానీ అది అవసరం లేదు. బోర్డు కనీసం ఒక డైరెక్టర్ ని కలిగి ఉండాలి. ప్రధాన కంపెనీ సమస్యలను పర్యవేక్షించడానికి మరియు నిర్ణయాలు తీసుకోవడానికి డైరెక్టర్లే బాధ్యులు.

రోజువారీ వ్యాపార కార్యకలాపాలకు బాధ్యత వహిస్తారు మరియు వ్యాపార సంబంధిత కార్యకలాపాలలో పనిచేసే అధికారం కలిగి ఉంటారు. **అధికారులను చట్ట ప్రకారం ఉద్యోగులుగా పరిగణించవచ్చు మరియు యు. ఎస్ లో పనిచేయడానికి వారి చట్టపరమైన స్థితిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంటుంది**.

## కార్పొరేషన్ సారాంశం

| | | |
|---|---|---|
| యజమానుల # | **1 + యజమానులు** | కార్పొరేషన్లు సాధారణంగా చాలా మంది యజమానులను కలిగి ఉంటాయి, వీరిని వాటాదారులు అని పిలుస్తారు, కానీ ఇది కేవలం ఒక వాటాదారుతో కూడా ఏర్పడవచ్చు. |
| స్టార్ట్ అప్ | **ప్రారంభించడానికి చాలా కృషి అవసరం.** | సర్టిఫికేట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ ఫైల్ చేసిన తర్వాత, అవసరమైన ఉప-చట్టాలను స్వీకరించడానికి మరియు డైరెక్టర్(ల) బోర్డుని ఎన్నుకోవడానికి తప్పనిసరిగా సంస్థాగత సమావేశం నిర్వహించాలి. |
| ఫీజులు/ఫారంలు | **చాలా ఖరీదు** | కార్పొరేషన్ ప్రారంభించడానికి సర్టిఫికేట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ కోసం $125 ఫైలింగ్ ఫీజు అవసరం. చట్టపరమైన మరియు/లేదా అకౌంటింగ్ ఫీజులకు గణనీయమైన ఖర్చులకు ఒక కార్పొరేషన్ దారి తీస్తుంది. |
| పన్ను తయారీ | **చాలా సంక్లిష్టమైనది** | వ్యాపార యజమానులు పన్ను బాధ్యతలను అర్థం చేసుకోవడానికి పన్ను నిపుణులను సంప్రదించమని ప్రోత్సహించబడతారు. |
| బాధ్యత | **చాలా తక్కువ బాధ్యత / ఆర్థిక ప్రమాదం** | బిజినెస్ అనేది బిజినెస్ యజమాని(ల) నుండి ఏర్పాటు చేయబడిన ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థ. యజమానుల బాధ్యత వ్యాపారంలో వారి ఆర్థిక పెట్టుబడికి పరిమితం చేయబడింది. |
| ప్రసక్త అవసరాలు | **అవును – కఠినమైనది ప్రసక్త అవసరాలు** | ▶ వార్షిక మరియు ప్రత్యేక వాటాదారుల సమావేశాలు<br>▶ రెగ్యులర్ మరియు ప్రత్యేక బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ (ల) సమావేశం<br>▶ కార్పొరేట్, పన్ను డాక్యుమెంట్ల ను సరిగ్గా ఉంచండి మరియు రికార్డ్ చేయండి<br>▶ ప్రతి 2 సంవత్సరాలకు చిరునామాను నిర్ధారించడానికి/అప్‌డేట్ చేయడానికి ద్వైవార్షిక ప్రకటనను ఫైల్ చేయండి |
| దీనికి మంచిది | చాలా పెట్టుబడి అవసరమున్న మరియు షేర్లను జారీ చేసి విక్రయించాలనుకునే చాలా మంది యజమానులు ఉన్న పెద్ద వ్యాపారాలు | |

# ఒక శీఘ్ర పోలిక - ఏ బిజినెస్ స్ట్రక్చర్ మీకు సరైనది?


| | ఏకైక యాజమాన్యం | సాధారణ భాగస్వామ్యం | పరిమిత భాగస్వామ్యం | పరిమిత బాధ్యత కంపెనీ | కార్పొరేషన్ |
|---|---|---|---|---|---|
| # యొక్క యజమానులు | 1<br>యజమాని | 2+<br>భాగస్వామి (లు) | 2+<br>సాధారణ మరియు పరిమిత<br>భాగస్వాములు | 1+<br>సభ్యుడు (లు) | 1+<br>వాటాదారుడు (లు) |
| స్టార్ట్ -అప్ ప్రక్రియ | సులభం 🟢 | సులభం 🟢 | మోస్తరుగా కష్టం 🟡 | మోస్తరు కష్టం 🟠 | చాలా కష్టం 🔴 |
| రుసుములు/ ఫారంలు | ఏదీ కాదు/ కనిష్టమైనది 🟢 | ఏదీ కాదు/ కనిష్టమైనది 🟢 | మోస్తరుగా ఖరీదైనది 🟡 | మోస్తరుగా ఖరీదైనది 🔴 | చాలా ఖరీదైనది 🔴 |
| పన్ను తయారీ | సరళమైనది 🟢 | మోస్తరు 🟢 | మోస్తరు 🟢 | మోస్తరు నుండి క్లిష్టం 🟠 | చాలా క్లిష్టమైన 🔴 |
| వ్యక్తిగత బాధ్యత | అధిక 🔴 | అధిక 🔴 | అధిక<br>సాధారణ భాగస్వాముల కోసం 🔴 | పరిమితం చేయబడింది 🟢 | పరిమితం చేయబడింది 🟢 |
| ప్రసక్త అవసరాలు | ఏదీ లేదు 🟢 | ఏదీ లేదు 🟢 | కొన్ని 🟡 | కొన్ని 🟠 | విస్తృతమైన 🔴 |

# వర్కర్ కోఆపరేటివ్

వర్కర్ కోఆపరేటివ్ అనేది ఒక వినూత్న వ్యాపార నమూనా, ఇక్కడ కార్మికులు బిజినెస్ కలిగి ఉంటారు మరియు నిర్వహిస్తారు. కార్మికులు సాధారణంగా సభ్యునిగా ఉండటానికి కోఆపరేటివ్ కి ద్రవ్య సహకారాన్ని అందిస్తారు మరియు దాని ఫలితంగా లాభాలలో వాటాను పొందుతారు. ఈ నమూనాలో, రుణాల ఆమోదం, ఒప్పందాలు మరియు కొత్త సభ్యులను అంగీకరించడం వంటి ముఖ్యమైన వ్యాపార నిర్ణయాలకు సంబంధించి ప్రతి కార్మికుడికి ఒకే రకమైన ఓటింగ్ అధికారం ఉంటుంది.

భాగస్వామ్యం, LLC లేదా కార్పొరేషన్ తో సహా ఈ గైడ్ లో గతంలో వివరించిన ఏదైనా వ్యాపార నిర్మాణాల ద్వారా సహకారాన్ని స్థాపించవచ్చు. సాధారణంగా, సహకార సంస్థలు LLC నిర్మాణాన్ని ఉపయోగిస్తాయి ఎందుకంటే ఇది అనువైనది మరియు ఏర్పాటు చేయడానికి మరియు నిర్వహించడానికి కార్పోరేషన్ కంటె తక్కువ ఖర్చులు అవసరం మరియు భాగస్వామ్యాల కంటే ఎక్కువ మొత్తంలో యజమానులకు ఇది అనువైనది. LLC సహకార సభ్యులకు పరిమిత బాధ్యతను అందిస్తుంది. వ్యక్తిగతంగా పని చేస్తున్నప్పుడు వేతన దొంగతనం లేదా ఇతర దుర్వినియోగాల ద్వారా దోపిడీకి గురికాకుండా చట్టపరమైన హోదా లేని వలసదారులను రక్షించడంలో సహకార సంస్థలు సహాయపడవచ్చు.

న్యూ యార్క్ రాష్ట్రానికి ఒక ప్రత్యేక వర్కర్ కొఆపరేటివ్ కార్పొరేషన్ చట్టం ఉంది, దీన్ని సభ్యత్వం, వాటాలు మరియు లాభాలు మరియు నష్టాల పంపిణీకి సంబంధించిన ప్రత్యేక హోదా మరియు నియమాలతో అభివృద్ధి చేయబడింది. మరింత సమాచారం కోసం, దయచేసి ఈ గైడ్ లోని వనరుల విభాగాన్ని సందర్శించండి.



**సాధారణ వ్యాపారం**

ఒక సాధారణ కార్పొరేషన్, LLC లేదా భాగస్వామ్యంలో, ప్రతి యజమాని కంపెనీలో ఎంత పెట్టుబడి పెడుతుంది అనే దానిపై కంపెనీ యొక్క యాజమాన్యం ఆధారపడి ఉంటుంది.

**వర్కర్ కోఆపరేటివ్**

వర్కర్ కోఆపరేటివ్‌లో, బిజినెస్ లో పని చేయడంపై యాజమాన్యం ఆధారపడి ఉంటుంది. సాధారణంగా అందరి పెట్టుబడి సమానంగా ఉంటుంది.



# నిర్వచనాలు

**ప్రమాణపత్రం**
నోటరీ వంటి చట్టం ప్రకారం అనుమతించబడిన వారిచే ధృవీకరించబడిన వ్రాతపూర్వక మరియు సంతకం చేసిన ప్రకటన.

**బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్**
కార్పొరేషన్ లో వాటాదారులకు ప్రాతినిధ్యం వహించడానికి మరియు వ్యాపారం యొక్క సాధారణ పర్యవేక్షణను అందించడానికి మరియు ప్రధాన నిర్ణయాలు తీసుకోవడానికి ఎన్నుకోబడిన వ్యక్తుల సమూహం.

**క్లయింట్**
స్వతంత్ర కాంట్రాక్టర్ నుండి సేవలను స్వీకరించే వ్యక్తి లేదా బిజినెస్.

**పారిశ్రామికవేత్త**
తన స్వంత వ్యాపారాన్ని స్వంతంగా ఆర్గనైజ్ మరియు నిర్వహణ చేసే వ్యక్తి.

**యజమాని**
మరొక వ్యక్తి యొక్క వేతనం మరియు ఉద్యోగ స్థితికి బాధ్యత వహించే వ్యక్తి లేదా బిజినెస్.

**ఇండివిడ్యుయల్ ట్యాక్స్ పేయర్ ఐడెంటిఫికేషన్ నంబర్ (ITIN)**
సామాజిక భద్రతా నంబర్‌కు అర్హత లేని కానీ, పన్నులు చెల్లించాల్సిన అవసరమున్న వ్యక్తులకు ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ జారీ చేసే నంబర్.

**ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ (IRS)**
ఫెడరల్ పన్నులను వసూలు చేయడానికి బాధ్యత వహించే ఫెడరల్ ప్రభుత్వ ఏజెన్సీ.

**బాధ్యత**
వ్యాపారంతో అనుబంధించబడిన చట్టపరమైన లేదా ఆర్థిక బాధ్యత లేదా రిస్క్ మొత్తం.

**సభ్యుడు**
పరిమిత బాధ్యత కంపెనీ (LLC) లో యజమానులు సభ్యులుగా సూచించబడతారు.

**అధికారులు**
అధికారులు కార్పొరేషన్ యొక్క రోజువారీ కార్యకలాపాలను నిర్వహిస్తారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే నియమించబడిన అధికారులు, కార్పొరేషన్ వ్యవస్థాపకులు/యజమానులు మరియు నిర్దిష్ట ఉద్యోగులు కూడా కావచ్చు.

**భాగస్వామ్యం**
ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒకే బిజినెస్ ను కలిగి ఉన్న బిజినెస్ స్ట్రక్చర్.  సాధారణ భాగస్వామ్యంలో, భాగస్వాములు నిర్వహణ బాధ్యతలు మరియు వ్యాపారం యొక్క లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. పరిమిత భాగస్వామ్యంలో కొంతమంది భాగస్వాములు వ్యాపారాన్ని నిర్వహిస్తారు మరియు కొంతమంది భాగస్వాములు వ్యాపారంలో మాత్రమే పెట్టుబడి పెడతారు కానీ భాగస్వాములందరూ బిజినెస్ యజమానులే.

**యాజమాన్యం**
బిజినెస్ యజమాని.

**వాటాదారులు**
వాటాదారు అంటే కంపెనీలో లేదా కార్పొరేషన్ లో వాటాలను కొనుగోలు చేసిన వ్యక్తి. షేర్‌హోల్డర్లు కార్పొరేషన్ లో తమ పెట్టుబడిలో దామాషా వాటాను కలిగి ఉంటారు.

# ముఖ్యమైన డాక్యుమెంట్లు

### ఆర్గనైజేషన్ ఆర్టికల్స్
పరిమిత బాధ్యత కంపెనీ (LLC) పేరు, LLCని రూపొందించడానికి అవసరమైన కౌంటీ మరియు చిరునామాను వివరించే డాక్యుమెంట్. ఆర్టికల్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ ఫైల్ చేసే సమయంలో లేదా ఆర్టికల్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ లో పేర్కొన్న ఏదైనా తదుపరి సమయంలో LLC ఏర్పడుతుంది, ఇది ఫైల్ చేసిన తేదీ నుండి 60 రోజులకు మించకూడదు.
*డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ లో ఫైల్ చేయబడినది.*
▶ **పరిమిత బాధ్యత కంపెనీ**

### ద్వైవార్షిక ప్రకటన
ప్రతి రెండు సంవత్సరాలకు NYS LLC లు మరియు కార్పొరేషన్లు ద్వైవార్షిక స్టేట్మెంట్ ను ఫైల్ చేయాలి మరియు వ్యాపార చిరునామాను నిర్ధారించడానికి లేదా అప్డేట్ చేయడానికి $9 ఫైలింగ్ రుసుమును చెల్లించాలి.
*డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ లో ఫైల్ చేయబడినది*
▶ **పరిమిత బాధ్యత కంపెనీ** ▶ **కార్పొరేషన్**

### ఉప-చట్టాలు
కార్పొరేషన్ ఎలా పనిచేస్తుందో తెలిపే వ్రాతపూర్వక డాక్యుమెంట్. ఈ సమాచారంలో డైరెక్టర్లు ఎలా ఎన్నుకోబడతారు, సమావేశాలు ఎలా నిర్వహించబడతాయి మరియు వాటాదారులు, డైరెక్టర్లు మరియు అధికారుల హక్కులు, విధులు మరియు అధికారాలు ఏమిటి మొదలైనవి ఉంటాయి.
*ఒక కాపీని కార్పొరేషన్ తప్పనిసరిగా ఉంచాలి.*
▶ **కార్పొరేషన్**

### ఊహించిన పేరు యొక్క ధృవీతకణ పత్రం
వ్యాపారం పేరు వ్యాపార యజమానికి భిన్నంగా ఉన్నప్పుడు మాత్రమే ఫారమ్ అవసరం.
*కౌంటీ క్లర్క్ తో ఫైల్ చేయబడినది*
▶ **ఏకైక యాజమాన్యం** ▶ **సాధారణ భాగస్వామ్యం**
▶ **దాని చట్టపరమైన పేరు నుండి వేరుగా ఉన్న పేరుతో పనిచేసే ఏదైనా సంస్థ**

### సర్టిఫికేట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్
కార్పొరేషన్ పేరు మరియు చిరునామాను పేర్కొనే డాక్యుమెంట్. కార్పొరేషన్ యొక్క ఉనికి ఇన్కార్పొరేషన్ సర్టిఫికేట్ దాఖలు చేసిన తేదీ లేదా సర్టిఫికేట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ లో పేర్కొన్న తర్వాత తేదీనందు (ఫైలింగ్ తేదీ నుండి 90 రోజులలోపు) ప్రారంభమవుతుంది.
▶ **కార్పొరేషన్**

### పరిమిత భాగస్వామ్యం యొక్క ధృవీకరణ పత్రం.
పరిమిత భాగస్వామ్య ఒప్పందంలోకి ప్రవేశించే భాగస్వాముల పేర్లు మరియు సమాచారాన్ని సూచించే ఫారమ్.
*డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ లో దాఖలు చేయబడినది*
▶ **పరిమిత భాగస్వామ్యం**

### ప్రచురణ యొక్క ధృవీకరణ పత్రం
పరిమిత భాగస్వామ్యాన్ని లేదా LLC ని ప్రారంభించడానికి మీరు వార్తాపత్రిక ప్రచురణ అవసరాలకు కట్టుబడి ఉన్నారని తెలియజేయడానికి మీరు ప్రమాణపత్రాలతో సమర్పించే ఫారమ్ (19 మరియు 22 వ పేజీలు చూడండి). సర్టిఫికేట్ ఆఫ్ లిమిటెడ్ పార్టనర్షిప్ లేదా ఆర్టికల్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ ను ఫైల్ చేసిన తర్వాత 120 రోజులలోపు ప్రచురణ యొక్క ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా ఫైల్ చేయాలి.
*డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ లో దాఖలు చేయబడినది*
▶ **పరిమిత భాగస్వామ్యం**
▶ **పరిమిత బాధ్యత కంపెనీ**

### I-9, ఉపాధి అర్హత ధృవీకరణ ఫారం
ఉద్యోగులందరూ వారు యునైటెడ్ స్టేట్స్‌లో చట్టబద్ధంగా పని చేయగలరని నిరూపించడానికి అవసరమైన ఫారం. మీ యజమాని తప్పనిసరిగా I-9 ఫారంను అందుకోవాలి మరియు అధీకృత యు. ఎస్. ప్రభుత్వ అధికారుల తనిఖీ కోసం దానిని అందుబాటులో ఉంచాలి.

### ఆపరేటింగ్ ఒప్పందం
దాని సభ్యులు, నిర్వాహకులు, ఉద్యోగులు లేదా ఏజెంట్ల హక్కులు, అధికారాలు, ప్రాధాన్యతలు, పరిమితులు లేదా బాధ్యతలను నిర్ణయిస్తుంది. ఆర్టికల్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ ఫైల్ చేసిన తర్వాత 90 రోజుల ముందు లేదా లోపల ఆపరేటింగ్ ఒప్పందం కుదుర్చుకోవచ్చు.
*ఒక కాపీని LLC తన దగ్గర తప్పనిసరిగా ఉంచాలి*
▶ **పరిమిత బాధ్యత కంపెనీ**

### భాగస్వామ్యం ఒప్పందం
సాధారణ భాగస్వామ్యం కోసం సిఫార్సు చేయబడింది మరియు పరిమిత భాగస్వామ్యానికి అవసరం, ఇది వ్యాపార భాగస్వాముల మధ్య ఏర్పాట్లు, హక్కులు మరియు బాధ్యతలను ఏర్పాటు చేస్తుంది మరియు రుజువు చేస్తుంది
▶ **సాధారణ భాగస్వామ్యం** ▶ **పరిమిత భాగస్వామ్యం**

# వనరులు

## NY రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలు:

### డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, డివిజన్ ఆఫ్ కార్పొరేషన్స్, స్టేట్ రికార్డ్స్ మరియు UCC

www.dos.ny.gov/corps/

న్యూయార్క్ రాష్ట్రంలో వ్యాపారాన్ని తెరవడానికి లేదా విస్తరించడానికి అవసరమైన ఫారంలు మరియు ఇతర చట్టపరమైన డాక్యుమెంట్ల గురించిన సమాచారం మరియు టెంప్లేట్లు.

### ఎంపైర్ స్టేట్ డెవలప్మెంట్, ఎంటర్ ప్రెన్యూరియల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్

esd.ny.gov/entrepreneurial-assistance-program

ఎంటర్ ప్రెన్యూరియల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (EAP) న్యూ యార్క్ రాష్ట్రం అంతటా స్థానిక కమ్యూనిటీలలో EAP కేంద్రాలను ఏర్పాటు చేసి, ఇటీవల వారి స్వంత వ్యాపారాన్ని ప్రారంభించిన లేదా వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఆసక్తి ఉన్న వ్యక్తులకు సూచన, శిక్షణ, సాంకేతిక సహాయం మరియు సహాయ సేవలను అందిస్తుంది

### ఆఫీస్ ఆఫ్ న్యూ అమెరికన్స్ (ONA)

1-800-566-7636

www.newamericans.ny.gov/business

ది ఆఫీస్ ఆఫ్ న్యూ అమెరికన్స్ న్యూ యార్క్ అంతటా 27 ఆపర్చునిటీ కేంద్రాలను కలిగి ఉంది, ఈ కేంద్రాలు వలస వచ్చిన వారికి శిక్షణ, ఆర్థిక వనరులు తో సహా చిన్న వ్యాపార సహకారాన్ని కూడా అందిస్తాయి.

### స్మాల్ బిజినెస్ డెవల్పమెంట్ సెంటర్ (SBDC)

1-800-732-7232

www.nyssbdc.com

24 ప్రాంతీయ కేంద్రాల ద్వారా ది న్యూ యార్క్ స్టేట్ స్మాల్ బిజినెస్ డెవల్పమెంట్ సెంటర్ (NYS SBDC) బిజినెస్ ప్రారంభించాలని కోరుకుంటున్నవారికి లేదా ఇప్పటికే ఉన్న బిజినెస్ యొక్క పనితీరును మెరుగు పరచాలని కోరుకుంటున్న న్యూ యార్క్ వాసులకు అధిక-నాణ్యత గల, ఉచిత లేదా తక్కువ ధరతో కూడిన బిజినెస్ కౌన్సెలింగ్ మరియు శిక్షణను అందిస్తుంది.

## NYC ప్రభుత్వ ఏజెన్సీలు:

### డిపార్ట్ మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫేర్స్, ఆఫీస్ ఫైనాన్షియల్ ఎంపవర్మెంట్

https://www.nyc.gov/site/dca/partners/financial-empowerment.page

తక్కువ ఆదాయగల, తమ ఆస్తులను నిర్మించుకోవాలని మరియు ఆర్థిక వనరులను ఎక్కువగా చేసుకోవాలని కోరుకునే. న్యూయార్క్ వాసుల సాధికారత మరియు రక్షణను ఆర్థిక విద్య మరియు కౌన్సెలింగ్ లక్ష్యంగా చేసుకుంటాయి. ఇందులో సురక్షితమైన మరియు సరసమైన ప్రధాన మైన్ స్ట్రీమ్ బ్యాంకింగ్ మరియు ఆదాయాన్ని పెంచే పన్ను క్రెడిట్స్ ప్రాప్యత గురించిన సమాచారం కలిగి ఉంటుంది.

### స్మాల్ బిజినెస్ సర్వీసస్(SBS)

https://www1.nyc.gov/nycbusiness/

న్యూ యార్క్ నగరంలో ఒక వ్యాపారన్ని స్థాపించడానికి, నిర్వహించడానికి లేదా బిజినెస్ పెంచాలని కోరుకునే పారిశ్రామికవేత్తలకు ఉచిత కోర్సులు, వర్క్ శాప్ లు, సలహా మరియు సహాయం.

### SBS ఇమ్మిగ్రెంట్ బిజినెస్ ఇనిషియేటివ్

www1.nyc.gov/nycbusiness/article/immigrant-business-initiative

SBS న్యూ యార్క్ అంతటా ఉచితంగా బిజినెస్ కోర్సులు, ఆర్థిక సహాయం, ప్రో-బోనో న్యాయ సేవలు మరియు ఇంకా ఎక్కువ సహాయాన్ని బహుళ భాషలలో అందజేస్తుంది.

## NYC ఆర్గనైసేషన్స్:

### బ్రూక్లిన్ పబ్లిక్ లైబ్రరీ, స్మాల్ బిజినెస్ మరియు ఎంటర్ ప్రెన్యూర్ సర్వీసస్

www.bklynlibrary.org/business/small-business

ఒకరితో ఒకరు సహాయం చేయడానికి బ్రూక్లిన్ వనరులు, వర్క్ షాప్లు, తరగతులు మరియు వ్యాపారాన్ని ప్రారంభించడం, అమలు చేయడం మరియు అభివృద్ధి చేయడంపై ఆంగ్లం, స్పానిష్, రష్యన్ మరియు క్రియోల్ లలో వివిధ స్థానాలు.

### బిజినెస్ ఔట్రీచ్ సెంటర్ నెట్వర్క్(BOCNET)

www.bocnet.org

చిన్న వ్యాపార రుణాలు, గృహ-ఆధారిత పిల్లల సంరక్షణ, బిజినెస్ అమెరికన్-స్టైల్ వర్క్షాప్ లు మరియు రెఫ్యూజీలతో సహా సేవలను అందుకోలేని సమాజాలకు బ్రోంక్స్, బ్రూక్లిన్, మాన్ హట్టన్, క్వీన్స్, స్టాటెన్ ఐలాండ్ లలో అనుకూలీకరించిన వ్యాపార సేవలను అందించే మైక్రో-ఎంటర్ప్రైజ్, చిన్న వ్యాపార అభివృద్ధి సంస్థ మైక్రో-ఎంటర్ప్రైజ్ ప్రాజెక్ట్.

### CAMBA స్మాల్ బిజినెస్ సర్వీసస్

718-287-2600

www.camba.org

ఒకరితో ఒకరు సంప్రదింపులు, చిన్న బిజినెస్ వర్క్ షాప్లు, వ్యాపార సలహాలు, ఇతర చిన్న వ్యాపార అభివృద్ధి భాగస్వాములతో అనుసంధానం మరియు వ్యాపార రుణాలు.

### కమ్యూనిటీ డెవల్పమెంట్ ప్రాజెక్ట్, ది లీగల్ ఎయిడ్ సొసైటీ

212-426-3000

www.legalaidnyc.org/civil-practice-pro-bono-projects

5 బారోగ్లలో న్యాయవాదులు మరియు క్లయింట్-అర్హత గల జనాభా కోసం శిక్షణలను నిర్వహిస్తుంది. చిన్న వ్యాపారాన్ని ప్రారంభించడం, వాణిజ్య లీజుపై సంతకం చేయడ, వ్యాపారం మరియు వ్యక్తిగత ఆస్తులను రక్షించడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. శిక్షణలు ఇంగ్లీష్ & స్పానిష్ భాషల్లో ఉంటాయి.

# వనరులు

## సెంటర్ ఫర్ అర్బన్ పెడగోగి (CUP)
www.welcometocup.org
ఎ గైడ్ టు వర్కర్ కో-ఆప్స్ ఇన్ ఎన్ వై సి తో సహా సంక్లిష్ట విధానాలు మరియు ప్రక్రియలకు సంబంధించిన బ్రోచర్‌లు మరియు బుక్‌లెట్‌ల ప్రచురణ.

## హెబ్ర్యూ ఫ్రీ లోన్ సొసైటీ
www.hfls.org/loan-programs/microenterprise/
న్యూ యార్క్ నగరం, లాంగ్ ఐల్యాండ్, మరియు వెస్ట్ చెస్టర్ నగరాల్లో తక్కువ – మధ్యస్థ ఆదాయంగల వాసులకు బిజినెస్ ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి వడ్డీ రహిత మైక్రో ఎంటర్ ప్రైజ్ రుణాలు.

## నైబర్ హుడ్ ఎంటర్‌ప్రెన్యూర్ లా ప్రాజెక్ట్, NYC బార్ జస్టిస్ సెంటర్
212-382-6633 (ముఖ్య)
212-626-7383 (ఉచిత లీగల్ హాట్లైన్)
nelp@nycbar.org
పన్ను సమస్యలు, ఒప్పందాలు మరియు కాంట్రాక్టులు, వాణిజ్య లీజు చర్చలు, కాపీరైట్లు, ట్రేడ్ మార్క్‌లు మరియు పేటెంట్లతో సహా వ్యాపారాన్ని ప్రారంభించడానికి తక్కువ నుండి మధ్యస్థ ఆదాయం కలిగిన సూక్ష్మ వ్యాపారవేత్తలకు చట్టపరమైన సేవలు.

## పునరుజ్జీవన ఆర్థిక అభివృద్ధి సంస్థ
www.renaissance-ny.org
తక్కువ-వడ్డీ వ్యాపార రుణాలు మరియు వ్యవస్థాపక శిక్షణ కార్యక్రమాలను అందించడం ద్వారా NYC లోని వలస, తక్కువ మరియు మధ్యస్థ-ఆదాయ కమ్యూనిటీలను మార్చడానికి అంకితమైన కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్.

## న్యాయ సేవల వాలంటీర్లు
347-521-5729
www.volsprobono.org/projects/microenterprise-project
చిన్న వ్యాపార యజమానులు మరియు సూక్ష్మ వ్యాపారవేత్తలకు అంకితమైన సిబ్బంది మరియు ప్రో బోనో లాయర్ల నెట్వర్క్ నుండి అధిక-నాణ్యత, ఉచిత న్యాయ సేవలకు ప్రాప్యత పొందడంలో సహాయపడుతుంది.

# NYC కోఆపరేటివ్ వనరులు:

## గ్రీన్ వర్కర్స్ కోఆప్
www.greenworker.coop
ఔత్సాహిక పారిశ్రామికవేత్తల బృందాలు కార్మికుల యాజమాన్యంలోని గ్రీన్ వ్యాపారాలను అభివృద్ధి చేయడంలో సహాయపడే ఇంటెన్సివ్ 5-నెలల సుదీర్ఘ శిక్షణ మరియు మద్దతు ప్రోగ్రాంను అందిస్తుంది మరియు శిక్షణ, కోచింగ్ మరియు సాంకేతిక సేవల యొక్క కలయికను ఉపయోగిస్తుంది

## న్యూ యార్క్ సిటీ నెట్వర్క్ ఆఫ్ వర్కర్ కోఆపరేటివ్స్ (NYC NOWC)
212-390-8178 (హాట్లైన్)
www.nycworker.coop
కార్మికుల సహకార సంస్థలు మరియు సహకార వ్యాపార నైపుణ్యాలపై నాయకత్వ అభివృద్ధి, శిక్షణ, వర్క్ షాప్లు, వ్యాపార మద్దతు మరియు సాంకేతిక సహాయం.

## వర్కర్స్ జస్టిస్ ప్రాజెక్ట్ - మేక్ ది రోడ్ న్యూ యార్క్
347-889-6347
www.workersjustice.org
కార్మికుల యాజమాన్యంలోని ఇతర సమస్యలతోపాటు సహకార సంఘాల అభివృద్ధి, మద్దతు మరియు ప్రమోషన్ ద్వారా స్థిరమైన ఉద్యోగాల కల్పన కోసం ఇమ్మిగ్రేషన్ రైట్స్ ఆర్గనైజేషన్ పనిచేస్తుంది .

# ఆన్లైన్ సాధనాలు:

## న్యూ యార్క్ బిజినెస్ ఎక్స్ ప్రెస్
www.businessexpress.ny.gov
మీ బిజినెస్ మరియు వృత్తిపరమైన అవసరాలకు గైడ్ సహాయం చేస్తుంది. ప్రశ్నావళిని పూరించండి మరియు బిజినెస్ విజార్డ్ మీ బిజినెస్ వ్యాపారాన్ని ప్రారంభించడానికి అవసరమైన ప్రతిదాని జాబితాను మీకు అందిస్తుంది.

## NYC బిజినెస్ పోర్టల్
www1.nyc.gov/nycbusiness

### దశల వారీ ప్రశ్నావళి
దశలవారీ ప్రశ్నావళీ పూరించండి మరియు మీరు పని చేసే పరిశ్రమ ఆధారంగా మీ బిజినెస్ ని ప్రారంభించడానికి మరియు నిర్వహించడానికి మీకు అవసరమున్న నగరం, రాష్ట్రం మరియు ఫెడరల్ లైసెన్సులు మరియు అనుమతుల గురించిన ఒక కస్టమైస్డ్ జాబితా అందుకోండి.

### ఇన్సెంటివ్ ఎస్టిమేటర్
ప్రశ్నావళీని పూరించండి మరియు మీ వ్యాపారం అర్హత పొందగల సంభావ్య ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు పన్ను క్రెడిట్ ల జాబితాను అందుకోండి.